క్లుప్తంగా

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

సాక్షినెట్‌వర్క్‌ : జిల్లాలోని పలు మండలాల్లో తహసీల్దార్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సంపేటలో విశ్వప్రసాద్‌, నల్లబెల్లిలో రాజేష్‌, రాయపర్తిలో ముల్కనూరి శ్రీనివాస్‌, వర్ధన్నపేటలో ఫణికుమార్‌, సంగెంలో రాజ్‌కుమార్‌, గీసుగొండలో రియాజుద్దీన్‌, ఖానాపురంలో కిరణ్‌కుమార్‌ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా తహసీల్దార్లను రెవెన్యూ కార్యాలయాల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పూలబొకేలు అందించి అభినందించారు. పలువురు సత్కరించారు.

రెండు గొర్రె పొట్టేళ్ల చోరీ

నల్లబెల్లి : మండలంలోని నందిగామలో గొర్రెల చోరీ గురువారం రాత్రి జరిగింది. నందిగామకు చెందిన చిట్టి కొంరయ్య గురువారం రాత్రి రోజు మాదిరిగానే తన 170 గొర్రె పొట్టేళ్లను షెడ్డులోకి తోలి నిద్రపోయారు. అదే రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఫెన్సింగ్‌ వైర్‌ తొలగించి షెడ్డులోని రెండు గొర్రె పొట్టేళ్లను చోరీ చేశారు. ఈ మేరకు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై నైనాల నగేష్‌ తెలిపారు.

గతంలోనూ..

గత మార్చి 26న కూడా చిట్టి కొంరయ్యతోపాటు నందిగామ, రేలకుంట గ్రామాలకు చెందిన చిట్టి రవి, అమ్మ కుమార్‌, బాలు నాయక్‌లకు చెందిన 8 గొర్రెలను ఎత్తుకుపోయారు. ఆ కేసులో ఇప్పటికీ నిందితులను పోలీసులు గుర్తించలేదనే విమర్శలున్నాయి. దొంగతనాలకు పాల్పడుతున్న వారిని వెంటనే గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పరిసరాల శుభ్రతకు పెద్దపీట

రాయపర్తి : సీజనల్‌ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల శుభ్రతకు పెద్దపీట వేస్తున్నట్టు సర్పంచ్‌ గజవెల్లి అనంతప్రసాద్‌ తెలిపారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ప్రైవేట్‌ కూలీలతో బ్లీచింగ్‌ పౌడర్‌ను వీధుల్లో శుక్రవారం ఆయన చల్లించి మాట్లాడారు. పరిసరాలు శుభ్రంగా ఉండేలా చొరవ తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నల్లతీగల సంతోష్‌, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌ డ్రైవ్‌ కేసులో ఒకరికి జరిమానా

దుగ్గొండి : మద్యం మత్తులో వాహనం నడిపిన కేసులో ఒకరికి నర్సంపేట మెజిస్ట్రేట్‌ కోర్టు జడ్జి రూ.2 వేల జరిమానా విధించినట్లు ఎస్సై జక్కుల పరమేష్‌ శుక్రవారం మీడియాకు తెలిపారు. మండలానికి చెందిన చేవ రాజు గురువారం సాయంత్రం డ్రంకెన్‌ డ్రైవ్‌లో చిక్కినట్టు చెప్పారు. కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్‌ ఎదుట హాజరు పరచగా జరిమానా విధించనట్లు ఎస్సై తెలిపారు.

ఎంపీ కవిత పరామర్శ

సంగెం : మండలంలోని గాంధీనగర్‌ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రావిపాటి వెంకటేశ్వర్‌రావును అతడి తల్లి నాగేంద్రమ్మ మృతి చెందిన క్రమంలో మహబూబాబాద్‌ ఎంపీ మాలోత్‌ కవిత శుక్రవారం పరామర్శించారు. తొలుత నాగేంద్రమ్మ చిత్రపటానికి ఎంపీ కవిత నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ కళావతి, సర్పంచ్‌ రావిపాటి ఏకాంబ్రం, బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు మాదినేని రాంరెడ్డి, రాజబాబు గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో..

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బోయిని వెంకటమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్‌ ఈదులకంటి రవీందర్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం రూ.2,500లు అందించారు. కార్యక్రమంలో కనుకుంట్ల యాకయ్య, బోయిని పెద్దులు, బోయిని కుమార్‌, పరుపాటి యాకూబ్‌రెడ్డి, రెడ్డబోయిన ఎల్లయ్య, గబ్బెట వెంకటయ్య, దేవేందర్‌, అశోక్‌, అనిల్‌ పాల్గొన్నారు.

నివాళి

వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు కాకర్ల వీరస్వామిని అతడి తండ్రి పరశురాములు (70) శుక్రవారం మృతి చెందగా అతడి మృతదేహానికి ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైస్‌ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీరస్వామిని అప్పారావు, భిక్షపతి, సోమలక్ష్మి, కుమారస్వామి పరామర్శించారు. వీరస్వామిని పరామర్శించిన వారిలో నాయకులు అన్నమనేని ఉమ యతిరాజారావు, సూరారపు నిరంజన్‌, గుడికందుల రాజు, సూర్యం, చిలుముల్ల రవి, కాకర్ల ఎల్లయ్య, ఉపేందర్‌ తదితరులున్నారు.

నేటితో 'రైతుబీమా' గడువు ముగింపు

సంగెం : రైతుబీమా పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు నేటి (శనివారం)తో గడువు ముగియనుందని మండల వ్యవసాయ అధికారి యాకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 ఆగస్టు 1964 నుంచి 14 ఆగస్టు 2005 మధ్య జన్మించిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌ కార్డు, నామిని ఆధార్‌ కార్డు జిరాక్స్‌లను సంబంధిత క్లస్టర్‌ ఏఈఓలకు అందజేయాలని పేర్కొన్నారు.

గుణాత్మక విద్యాబోధనే ధ్యేయం



నర్సంపేట రూరల్‌ : శిక్షణా తరగతిని ప్రారంభిస్తున్న నోడల్‌ ఆఫీసర్‌ కొర్ర సారయ్య

నర్సంపేట రూరల్‌ : విద్యార్థులకు గుణాత్మక విద్యాబోధన అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని చేపట్టిందని మండల నోడల్‌ ఆఫీసర్‌ కొర్ర సారయ్య తెలిపారు. పట్టణంలోని మోడల్‌ ప్రభుత్వ హైస్కూల్‌లో గణితంపై ఉపాధ్యాయులకు శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు గుణాత్మక విద్యాబోధన అందించి మెరుగైనా ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆర్పీలు విజేందర్‌రావు, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ: ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాలను పెంచుకోవాలని 'తొలిమెటు' కార్యక్రమ మండల నోడల్‌ ఆఫీసర్‌ ఉండ్రాతి సుజన్‌తేజ సూచించారు. మండల కేంద్రంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రిసోర్స్‌పర్సన్లుగా రామకృష్ణ, ఈర్యా నాయక్‌ వ్యవహరించారు. కార్యక్రమంలో హైస్కూల్‌ హెచ్‌ఎం రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ: మాట్లాడుతున్న సుజన్‌తేజ


వర్ధన్నపేట : మాట్లాడుతున్న మార్గం భిక్షపతి

వర్ధన్నపేట : విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని జెడ్పీటీసీ మార్గం భిక్షపతి ఆకాంక్షించారు. జెడ్పీ హైస్కూల్‌లో కాంప్లెక్స్‌ హెచ్‌ఎం, నోడల్‌ అధికారి అడప సురేందర్‌ అధ్యక్షతన నిర్వహించిన ఎఫ్‌ఎల్‌ఎన్‌ రెండో రోజు శిక్షణ కార్యక్రమానికి జెడ్పీటీసీ భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం


నర్సంపేట రూరల్‌ : చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

నర్సంపేట రూరల్‌ : రైతు రుణమాఫీకి ప్రభుత్వం నిర్ణయించిన క్రమంలో మండలంలోని గురిజాల గ్రామంలోని రైతు వేదికలో సీఎం కేసీఆర్‌, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, సర్పంచ్‌ గొడిశాల మమత సదానందం, ఎంపీటీసీ బండారి శ్రీలత రమేష్‌, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు, మోటూరి రవి, పీఏసీఎస్‌ చైర్మన్‌ ఆకుల రమేష్‌, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రైతులకు రుణమాఫీ అమలు చేయడానికి పభ్రుత్వం నిర్ణయించిన క్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ పాపయ్యపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్‌, సొసైటీ డైరెక్టర్‌ రాంబాబు, నాయకులు భూక్య బాలు, కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అరెస్ట్‌

సాక్షి నెట్‌వర్క్‌ : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంప్‌ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రాయపర్తి, దుగ్గొండి, ఖానాపురం మండల్లో జీపీ కార్మికులను పోలీసులు అరెస్ట్‌ చేసి స్టేషన్‌కు తరలించారు. ఖానాపురంలో చలో అసెంబ్లీకి బయల్దేరిన రెండో ఏఎన్‌ఎంలను సైతం అరెస్ట్‌ చేసి తదనంతరం వదిలేశారు.

బీఆర్టీయూ నాయకుల..

వర్ధన్నపేట : మండలంలోని బీఆర్టీయూ నాయకులను పోలీసులు అరెస్ట్‌ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌ మీడియాతో మాట్లాడారు. తాము సమ్మెలో పాల్గొన లేదని చెప్పినా అరెస్టు చేశారన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ ధరించాలి



దుగ్గొండి : ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్‌ ధరించాలని ఎస్సై జక్కుల పరమేష్‌ సూచించారు. మండలంలోని గిర్నిబావిలో శ్రీరామ ఆగ్రో ఏజెన్సీస్‌ నిర్వాహకులు సమకూర్చిన హెల్మెట్లను ఆయన రైతులకు శుక్రవారం ఉచితంగా అందించి మాట్లాడారు. హెల్మెట్‌ ధరిస్తే ప్రమాదం జరిగినా ప్రాణాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఓడేటి తిరుపతిరెడ్డి, మొగ్గం మహేందర్‌, బానోతు రవీందర్‌నాయక్‌, శ్రీరామ ఆగ్రో ఏజెన్సీస్‌ యజమాని బండారి ప్రకాష్‌ పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం


విద్యార్థులకు బుక్స్‌ అందజేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ

పర్వతగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అసిస్టెంట్‌ సోషల్‌ వెల్ఫేర్‌ ఆఫీసర్‌ (ఏఎస్‌డబ్ల్యూఓ) వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్‌ హాస్టల్‌లోని విద్యార్థులకు ఆయన శుక్రవారం నోట్‌బుక్స్‌, బెడ్‌షీట్స్‌, కార్పెట్స్‌, స్కూల్‌ బ్యాగ్స్‌, స్కూల్‌ షూ, స్పోర్ట్స్‌ షూ, స్పోర్ట్స్‌ మెటీరియల్‌ పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం ప్రీ మెట్రిక్‌ హాస్టళ్లలో కోట్లాది రూపాయలతో అనేక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్‌ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తములుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మహేంద్ర, ఎంఈఓ కార్యాలయ క్లర్క్‌ జయరాం, వార్డెన్‌ రవికుమార్‌, వసతి గృహ సిబ్బంది సంతోష్‌కుమార్‌, సునీల్‌కుమార్‌, రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూమి కేటాయించాలని వినతి


నర్సంపేట: ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామ శివారులోని సర్వే నంబర్‌ 289/1/1లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దు ఏర్పాటు చేసి పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని కోరుతూ సీపీఎం చెన్నారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడారు. అనేక సార్లు తహసీల్దార్‌కు దరఖాస్తు చేసిన పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలని..

వర్ధన్నపేట : పంచాయతీ రాజ్‌ నాల్గో తరగతి ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరుతూ నాల్గో తరగతి ఉద్యోగులు జెడ్పీటీసీ మార్గం భిక్షపతికి శుక్రవారం వినతిపత్రం అందచేశారు. అనంతరం నాల్గో తరగతి ఉద్యోగులు వారి సమస్యలను భిక్షపతికి వివరించారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జూలూరి చంద్రకళ, గాయాల సుమన్‌, రాహిల్‌, గౌసియా బేగం తదితరులున్నారు.

తుంగబంధం కాల్వ గండ్ల పూడ్చివేత

ఖానాపురం : మండలంలోని పాకాల ఆయకట్టు పరిధిలోని తుంగబంధం కాల్వకు పడిన గండ్లను ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు శుక్రవారం పూడ్చివేయించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా గండ్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. మరో రెండ్రోజుల్లో అన్ని గండ్లనూ పూడ్చి వేయించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

సంగెం : పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు కోరారు. స్థానిక పశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ కక్కెర్ల శరత్‌, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పులి వీరస్వామి, మాజీ డైరెక్టర్‌ కోడూరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు ఏర్పాటు చేయాలి


దివ్యాంగులతో మాట్లాడుతున్న జక్కి శ్రీకాంత్‌

వర్ధన్నపేట : దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్‌ పార్టీ మండల వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ జక్కి శ్రీకాంత్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మండలంలోని ఇల్లంద లోని మీ సేవా కేంద్రం వద్ద స్లాట్‌ బుక్‌ చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులతో శుక్రవారం ఆయన మాట్లాడారు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలోనే క్యాంపు ఏర్పాటు చేస్తుండడంతో స్లాట్‌ బుకింగ్‌లో ఇబ్బందులు ఎదురౌతున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 10 నెలలుగా సర్టిఫికెట్లు మంజూరు చేయకుండా కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు షరీఫ్‌, నాయకులు దిలీప్‌, శ్రీనివాస్‌, సమ్మయ్య, రంగయ్య, సారమ్మ, లక్ష్మీ, సమ్మక్క, రాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

నర్సంపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాల క్రమంలో వరద బాధితులకు అండగా ఉంటామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాబు, కుమారస్వామి తెలిపారు. పట్టణంలో వరద బాధితుల కోసం శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా బాబు, కుమారస్వామి మాట్లాడారు. వరదలతో పేదలు భారీగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్‌, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప సభను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న మంద రాజు

నర్సంపేట : హైదరాబాద్‌లో తలపెట్టిన విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, జాతీయ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌ కోరారు. పట్టణంలోని ఆర్‌ అండ్‌ బీ గెస్ట్‌హౌజ్‌లో ఎమ్మార్పీఎస్‌ జిల్లా కన్వీనర్‌ కట్ల రాజశేఖర్‌ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రాజు, ప్రణయ్‌దీప్‌ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీని త్వరలో అమలు చేసేలా ఒత్తిడి చేయాల్సిన తరుణం ఆసన్నమైందని చెప్పారు. పార్లమెంటులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్‌ చేస్తూ ఛలో హైదరాబాద్‌ విశ్వరూప మహాసభను నిర్వహించనున్నట్టు వివరించారు. సమావేశంలో నాయకులు తడుగుల విజయ్‌, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్‌ స్కూల్‌ను వినియోగించుకోండి



చెన్నారావుపేట : అర్హులు ఓపెన్‌ స్కూల్‌ను వినియోగించుకోవాలని కోఆర్డినేటర్‌, హెచ్‌ఎం ఉమారాణి, అసిస్టెంట్‌ కోఆర్డినేటర్‌ బాలాజీరావు కోరారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓపెన్‌ స్కూల్‌ ప్రవేశాల కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, కరదీపికలను శుక్రవారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. స్థానిక పాఠశాలలో ఆదివారం, సెలవు రోజుల్లో తరగతులు ఉంటాయని తెలిపారు. ఈనెల 10 వరకు ప్రవేశాలు తీసుకుంటామని తెలిపారు. ఆలస్య రుసుముతో ఈనెల 11 నుంచి 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాల కోసం సెల్‌ నంబర్‌ 9866776286లో సంప్రదించాలని సూచించారు.

రైతులకు పరిహారం అందించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో వడగండ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం డబ్బులు అందించాలని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్‌, కాంగ్రెస్‌ పార్టీ నియోజకవర్గ కన్వీనర్‌ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఈ మేరకు వారు జిల్లా కలెక్టర్‌ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్‌ కోట శ్రీవత్సలకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నాటి వడగండ్ల వర్షానికి వేల ఎకరాల్లో పంటల నష్టం జరిగినట్టు తెలిపారు. సీఎం కేసీఆర్‌ ఎకరాకు రూ.10 వేల సాయం అందిస్తామని స్వయంగా ప్రకటించారని, నష్టం నివేదికను అందజేసి నాలుగు నెలలు గడుస్తున్నా పరిహారం ఇవ్వలేదని చెప్పారు. పరిహారం డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సి ఉండగా అధికార పార్టీ రాజకీయ స్వార్థంతో చెక్కుల రూపంలో ఇచ్చేలా వ్యవసాయ శాఖపై ఒత్తిడి చేసినట్టు ఆరోపించారు. కలెక్టర్‌ ఖాతాలో జమ అయిన పరిహారం డబ్బులను తక్షణమే బాధిత రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ పాలాయి శ్రీనివాస్‌, కాంగ్రెస్‌ పార్టీ నర్సంపేట మున్సిపల్‌ ఫ్లోర్‌లీడర్‌ వేముల సాంబయ్య, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి, నర్సంపేట మండల అధ్యక్షులు హరిబాబు, అశోక్‌, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ గెలిస్తే రూ.500లకే వంట గ్యాస్‌


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నర్సంపేట : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ గెలిచి అధికారంలోకి వస్తే రూ.500లకే ప్రజలకు వంట గ్యాస్‌ సిలిండర్‌ అందుతుందని ఆ పార్టీ స్థానిక మున్సిపల్‌ ఫ్లోర్‌లీడర్‌ వేముల సాంబయ్య గౌడ్‌ తెలిపారు. పట్టణంలోని 22వ డివిజన్‌లో 'మీ ఇంటికి మన కాంగ్రెస్‌' కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే ఏడాదిలో 2 ఉద్యోగాలు భర్తీ చేస్తుందని, ఒక్కో ఇంట్లో ఎందరు లబ్ధిదారులున్నా వారందరికీ పింఛన్‌ రూ.4 వేలు చొప్పున అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రతన్‌కుమార్‌, పట్టణ ఉపాధ్యక్షుడు సారంగంగౌడ్‌, పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, 22వ డివిజన్‌ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌, తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ తిరుమల్‌కు అభినందనలు

నర్సంపేట : స్థానిక ఏసీపీ తిరుమల్‌ను ఏబీఎస్‌ఎఫ్‌ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్‌, నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పట్టణంలోని హాస్టళ్లు బస్టాండ్‌ ఆవరణల్లో షీ టీంల నిఘా ఏర్పాటు చేయడంతోపాటు పెట్రోలింగ్‌ నిర్వహించాలని సూచించారు. ఏసీపీని కలిసిన వారిలో నాయకులు అజయ్‌, రమేష్‌, శ్రీకాంత్‌, వినయ్‌, ప్రశాంత్‌, ప్రమోద్‌, వంశీ పాల్గొన్నారు.

హ్యూమన్‌ రైట్స్‌ సభ్యులు

ఏసీపీ తిరుమల్‌ను ఇంటర్నేషనల్‌ హ్యూమన్‌ రైట్స్‌ ప్రొటెక్షన్‌ కౌన్సిల్‌ రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు రహీమోద్దీన్‌, ఏకాంబ్రం, బొడ్డుపల్లి అజయ్‌, రాజ నరేందర్‌రెడ్డి, రమేష్‌ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

సీఐ రవికుమార్‌కు అభినందనలు

నర్సంపేట రూరల్‌ : స్థానిక టౌన్‌ సీఐగా సుంకరి రవికుమార్‌, ఎస్సైగా శీలం రవి బాధ్యతలు స్వీకరించగా వారికి బీఆర్‌ఎస్‌ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు మచ్చిక రాజు, కడారి కుమారస్వామి, తెలంగాణ స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ప్రతినిధులు కలిసి పూలబొకే అందించి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గిరిగాని సుదర్శన్‌, బిజ్జంకి ప్రభాకర్‌, బోయిన వెంకటస్వామి, ఎర్రబోయిన రాజశేఖర్‌, పిట్టల సురేందర్‌, కోట డేవిడ్‌, కాసుల రవికుమార్‌, కాసుల వెంకటాచారి, మొగిలిచర్ల రాము, మైస వసంత, వేల్పుల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను హరించేలా కుట్ర


నర్సంపేట : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నర్సంపేట : సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల హక్కులను హరించేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం ఆరోపించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సదరు నాలుగు లేబర్‌ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్‌ చేశారు. ఆ దిశగా పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం అనుబంధ మిల్‌ అండ్‌ హమాలీ వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా కార్యదర్శి రుద్రారపు ఎల్లయ్య, జిల్లా అధ్యక్షుడు బైరబోయిన ఐలయ్య, జిల్లా నాయకులు మెరుగు జనార్దన్‌, మంద మల్లయ్య పాల్గొన్నారు.

రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో..

ఖానాపురం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్‌ చేస్తూ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రాంచందర్‌, ఐలయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్‌, తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ ప్లాంట్‌ ఏర్పాటు అభినందనీయం


వాటర్‌ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్‌ రమేష్‌, సీనియర్‌ మేనేజర్‌ ప్రతాప్‌రెడ్డి

చెన్నారావుపేట : ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేలా బాలవికాస ఆధ్వర్యంలో వాటర్‌ ప్లాంట్‌ ఏర్పాటు చేయడం అభినందనీయమని గొల్లపల్లి సర్పంచ్‌ బానోత్‌ రమేష్‌ అన్నారు. మండలంలోని ఆ గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ ప్లాంట్‌ను ఆ సంస్థ ప్రోగ్రాం సీనియర్‌ మేనేజర్‌ కందుల ప్రతాప్‌రెడ్డితో కలిసి సర్పంచ్‌ రమేష్‌ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు వాటర్‌ ప్లాంట్‌ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్‌ ప్రసాద్‌, ఉపసర్పంచ్‌ గుగులోతు సుజాత రాంచందర్‌, సారంగం, రాణి, అశోక్‌, కన్నె రాజ్యలక్ష్మి, మహేందర్‌, తదితరులు పాల్గొన్నారు.

శిశువుకు తల్లిపాలే శ్రేష్టం



ఖానాపురం : శిశువుకు తల్లిపాలే శ్రేష్టమని ఎంపీపీ ప్రకాశ్‌రావు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడారు. తల్లిపాలు పట్టించడం ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. శిశువుకు క్యాల్షియం అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రవీణ్‌కుమార్‌, సుమన్‌, సూపర్‌వైజర్‌ రమ, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.